
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 09 - 11 - 2024

# పేరుకు మాత్రమే ఎపిఆర్ఎస్ మైనారిటీ పాఠశాల

## విద్యార్థులకు పూర్తి వసతులు కల్పించడంలో విఫలమైన అధికారులు..

- పగలు తరగతి గదులు, రాత్రి పడక గదులు,
- ఆరు బయట భోజనాలు,వర్షం వస్తే తడవాల్సిందే
- కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం ఇబ్బందులో విద్యార్థులు
- రాప్తాడు మండలంలో కేటాయించిన స్థలంలో శాశ్వత భవనం నిర్మించాలి
- తరగతులు వెంటనే ప్రారంభించాలిని : పి ఎస్ ఎఫ్ ఐ
- విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతి పత్రం
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ
- వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తాము : బండారు శ్రావణి శ్రీ




అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)
ఈ సందర్భంగా పి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఆలం, మాట్లాడుతూ గార్లదిన్నె గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. అలాంటి పాఠశాలల్లో తమ పిల్లలు చదివితే ప్రయోజకులవుతారని ఆశలు పెట్టుకుంటారు.గురుకులంలో అడ్మిషన్ లభిస్తే తమ బిడ్డ భవిష్యత్తు బాగుంటుందని తల్లిదండ్రులు గురుకులం పాఠశాలలో చదివించేందుకు పిల్లలను తల్లిదండ్రులు చేరుస్తున్నారు. అయితే గార్లదిన్నె మైనార్టీ గురుకుల పాఠశాల ఇందుకు భిన్నంగా మారింది. ఆ పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవు, అనంతపురం నగరం మూడో రోడ్డులోని అద్దె భవనంలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలో సరైన సదుపాయాలు లేకపోవడంతో గార్లదిన్నె ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం నిర్మించిన భవనంలోకి 2016 సంవత్సరంలో అక్కడికి మార్చారు, గురుకుల పాఠశాల స్నానాలు గదులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల ఆరు బయట స్నానాలు చేయాల్సిన పరిస్థితి వస్తుంది.భోజనం చేసేందుకు సరైనది వంట గదులు సరిగా లేవు. దీంతో భోజనాలు సైతం ఆరుబయటి చేయాల్సిన పరిస్థితి నెలకొంది. భోజనం చేసి సమయంలో వర్షం వస్తే వానలో తడుస్తూ భోజనం చేయాల్సింది. అయినప్పటికి అసౌకర్యాలతోనే మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు బస చేయాల్సి వస్తోంది.పలుమార్లు గురుకుల పాఠశాల పర్యవేక్షణకు వచ్చిన అధికారులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ గోడు వెల్లబోసుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. అదేవిధంగా మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రతి ఏదాది విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో సదరు భవనం విద్యార్థులకు ఏ మాత్రం సరిపోవడం లేదు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన విద్యార్థులు గురుకులలో చదువుతున్నారు. 450 మంది విద్యార్థులకు కేవలం 12 గదులు మాత్రమే ఉన్నాయి. అది కూడా తక్కువ విస్తీర్ణంతో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో పగలు తరగతి గదులుగా రాత్రి పడక గదులుగా వినియోగించుకోవాల్సిన దుస్థితి విద్యార్థులకు ఎదురవుతోంది.విద్యార్థుల సామగ్రి సైతం ఆ గదులలోనే పెట్టుకుంటున్నారు. ఒక్కో గదిలో 10 నుంచి 80 మంది విద్యార్థులు ఉండాల్సి వస్తోంది అలాగే కాలకృత్యాలకు విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా మరుగుదొడ్లు లేవు. ఉన్న వాటిలో సగం శాతం వాటికి తలుపులు లేవు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మైనార్టీ పాఠశాలకు కేటాయించిన స్థలంలో వెంటనే భవనాలు నిర్మించి తరగతులు ప్రారంభించాలని పి ఎస్ ఎఫ్ ఐ, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘం తరపున కోరుతున్నాము.పి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రతిభ భారతి,పి ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రవికుమార్,జిల్లా ఉపాధ్యక్షురాలు మౌనిక.తదితరులు పాల్గొన్నారు.

---

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో స్థాయీ సంఘ సమావేశము





అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)
స్థానిక అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములోని ప్రధాన సమావేశ మందిరం నందు అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారి అధ్యక్షతన మొదటి (ప్రణాళిక మరియు ఆర్థిక) స్థాయి సంఘ, రెండవ (గ్రామీణాభివృద్ధి స్థాయి సంఘం) స్థాయి సంఘ, నాలగవ (విద్యా, వైద్యం) స్థాయి మరియు ఏడవ (పనులు) స్థాయి సంఘముల, వైస్ చైర్ పర్సన్ వారి అధ్యక్షతన 6వ (సాంఘిక సంక్షేమం) స్థాయి సంఘ, గుమ్మగట్ట జడ్పిటిసి గారి అధ్యక్షతన మూడవ (వ్యవసాయ స్థాయి సంఘం) స్థాయి సంఘ, మరియు సంబంధిత అధ్యక్షుల అధ్యక్షతన 5వ స్థాయి సంఘం (స్త్రీ సంక్షేమం) సమావేశములు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు ప్రగతి నివేదికలు మరియు వారి శాఖ ద్వారా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను స్థాయీ సంఘ సభ్యులకు వివరించారు, అనంతరం స్థాయీ సంఘ సభ్యులు వారి సంబంధిత ప్రాదేశిక నియోజక వర్గం నందు గల సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించవలసినదిగా గౌరవ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు సంబంధిత అధికారులను అదేశించడం జరిగినది. ప్రతి శాఖ అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలకు తప్పకుండా రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రతి ప్రజా ప్రతినిధికి పార్టీలకు అతీతంగా ప్రోటోకాల్ పాటించాలని, సమావేశాలకు అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరుకావాలని తెలియజేస్తూ, సమావేశంలో సభ్యులు తెలియజేసిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, తదుపరి సమావేశంలోగా పరిష్కరించి ఆ విషయాన్ని సంభందిత జెడ్.పి.టి.సి.సభ్యులకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ సమావేశాలలో జడ్పీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీ వెంకటసుబ్బయ్య గారు, సంబంధిత స్థాయీ సంఘాలలోని జెడ్.పి.టి.సి.సభ్యులు మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## కళ్యాణదుర్గం సబ్ డివిజన్లోని వివిధ పోలీసు స్టేషన్లు ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం అర్బన్, రూరల్ సర్కిల్ , రూరల్ యు.పి.ఎస్ పోలీసు స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

ఈ మూడు పోలీస్ స్టేషన్లు, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు స్టేషన్లలోని లాకప్, రిసెప్షన్, జి.డి మరియు రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. క్రైం చార్టును పరిశీలించి ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయి, వాటి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు.

ఈ పోలీసు స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో శాంతిభద్రతల గురించి చర్చించారు. సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్, ఎక్సైజ్ కేసులను సమీక్షించారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు భరోసా కల్గించే విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమర్ధవంతమైన నేర నియంత్రణ, ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. సైబర్ క్రైం, డయల్ -100, సీసీ కెమేరాల ప్రాముఖ్యతలపై అవగాహన చేయాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు.

అనంతరం ... పోలీసు స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సాధకబాధకాలు విన్నారు. విధుల్లో ఏమి చేయాలో, ఏమి చేయకూడదో దిశా నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, సి.ఐ లు వంశీకృష్ణ, వెంకటరమణ, నీలకంఠేశ్వర్, వెంకటరమణలు ఉన్నారు.

## నగరంలో గుంతలు పడ్డ రోడ్లకు త్వరలోనే మోక్షం : ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో గుంతలు పడ్డ రోడ్లకు త్వరలోనే మోక్షం లభిస్తుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ టౌన్ లోని తిలక్ నగర్ లో ఆయన పర్యటించారు. ఉదయం ఏడు గంటల నుంచి ఇంటింటికి వెళ్లి ఆయన సమస్యలు తెలుసుకున్నారు. దుకాణాలు ఎక్కువగా ఉండటంతో ఆ ప్రాంతాలంతా కలియతిరిగారు. ప్రతి దుకాణం వద్దకు వెళ్లి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. స్థానికులు ప్రధానంగా రోడ్డు సమస్య గురించి ప్రస్తావించారు. ఇరుకైన రోడ్లు ఉన్నాయని.. పైగా గుంతలు పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. డ్రైనేజీలు కూడా సరిగా శుభ్రం చేయడం లేదని.. ఇటీవల కొంత మెరుగుపడిందని స్థానికులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు అధ్వాన్నంగా మారాయని అన్నారు. ఇప్పటికే నగరంలోని రోడ్ల మరమ్మతులకు 35 లక్షల రూపాయలతో ఎన్.సి.ఏ.పి నిధులు కోసం ప్రతిపాదనలు పంపామని.. ప్రస్తుతం కలెక్టర్ వద్ద ఈ ఫైల్ ఉందన్నారు. త్వరలోనే నిధులు రాగానే గుంతలు పడ్డ రోడ్లన్నింటికీ మరమ్మతులు చేస్తామని చెప్పారు. గత ఐదేళ్లలో అధ్వాన్నంగా మారిన పరిస్థితిలన్నింటినీ ఒక్కొక్కటిగా మారుస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.....

## మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసి... విద్యార్థుల ఆకలిని తీర్చండి



అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)
ఈ రోజు అఖిల భారత విద్యార్థి బ్లాక్, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి గారిని కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత ధరలకు అనుకూలంగా మిస్ కాటమోటిక్ చార్జెస్ పెంచాలనితెలియజేశారు. అదేవిధంగా విద్యా రంగ సమస్యలపై త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి సమస్యలను పరిష్కరించాలని సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చే న్నవరం వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం లేక విద్యార్థిని విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్న పరిస్థితి ఏర్పడింది అన్నారు. విద్యార్థులు ఆకలి కేకలు భరించలేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు అన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లోఎమ్మెల్యేలు ప్రభుత్వజూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు ప్రస్తావించాలని విద్యారంగా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే గారికి విద్యార్థి సంఘాల నేతలు తెలియజేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ధర్నా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు లక్ష్మీపతి నాయక్, మధు చౌదరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, నవంబర్ 8 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గం పరిధిలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందించారు. నియోజవర్గ వ్యాప్తంగా రూ. 634089 ల చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో,అంతేగాకుండా ప్రమాదాలలో గాయపడి మెరుగైన వైద్యం పొందెందుకు అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్న, పేదలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కూటమి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ కుమార్ ను సన్మానించిన రెవెన్యూ సిబ్బంది



యాడికి, నవంబర్ 8 (అనంత ప్రభ)

యాడికి మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న రాజ్ కుమార్ ను గుంతకల్ రెవెన్యూ డివిజన్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గుంతకల్ రెవిన్యూ డివిజన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రెవెన్యూ ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, డివిజన్ పరిధిలోని రెవిన్యూ ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కారం చేయడానికి కమిటీ సభ్యుల సహకారంతో త్వరితగతిన పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో యాడికి మండల డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# నేడు, రేపు ఓటు నమోదు



యాడికి, నవంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యాడికి మండలంలో ఓటరు జాబితాలో నమోదు కొరకు నేడు, రేపు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ నమోదు, సవరణ దరఖాస్తులను బూత్ లెవెల్ అధికారులు స్వీకరిస్తారని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవలసిందిగా యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి



కూడేరు, నవంబర్ 8 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం పెన్నాహోబిలం దేవస్థానం నందు ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు పెళ్లి అంగరంగ వైభవంగ నిర్వహించారు. పెళ్లికి విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఎంఆర్పిఎస్ ఎంఎస్పి ఉమ్మడి జిల్లాల కన్వీనర్ సామ్రాట్ మధులతో పాటు ఎమ్మార్పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి నాగమ్మ, శాంతకుమారి, సుబ్బమ్మ, రమాదేవి, భవ్యశ్రీ ,సౌమ్యశ్రీ ఎంఆర్పిఎస్ కూడేరు మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సిద్ధప్ప, వడ్డుపల్లి,మనోజ్ కుమార్, లక్ష్మీనారాయణ దళిత సంఘం నాయకులు చిన్నజల్లాల పురం ఎర్రిస్వామి తదితరులు హాజరై రామాంజనేయులు లక్ష్మీల దంపతులను ఆశీర్వదించారు.

## జాతీయ స్థాయి హాకీ జట్టుకు ఎంపికైన సనప విద్యార్థి




ఆత్మకూరు, నవంబర్ 8 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని సనప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సంధ్య రాష్ట్రస్థాయి జాతీయ జట్టుకు ఎంపికైంది.నెల్లూరులో 3,4,5 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల నందు అనంతపురం జిల్లా బాలికలు అత్యంత ప్రతిభ కనబరిచి రన్నర్స్ గా రావడం జరిగినది. అదేవిధంగా ఈనెల 17 నుంచి హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి జట్టులో సనప విద్యార్థిని సంధ్య టెన్త్ క్లాస్ జాతీయ స్థాయిలో సెలెక్ట్ కావడం జరిగింది. సంధ్యాను హైస్కూల్ హెచ్ఎం సుధా , పిడి గట్టు నాగరాజు ఉపాధ్యాయ బృందం నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందించడం జరిగినది గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# తుది శ్వాస విడిచిన మరుగుజ్జు మద్దిలేటి



కూడేరు, నవంబర్ 8 (అనంత ప్రభ)

కూడేరు మండలం మరుగుజ్జు సంఘం నాయకుడిగా ఉంటూ వికలాంగుల సంఘాలలో మమేకమై ఎన్నో ధర్నాలు రాస్తారోకో లలో అదేవిధంగా ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొనేవాడని ఇటీవల మరుగుజ్జు మద్దిలేటి అనారోగ్య పరిస్థితి వల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. మరుగుజ్జు మద్దిలేటి ఆరోగ్య క్షీణించడంతో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు తుది శ్వాస విడిచారు. కావున విహెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు కార్యకర్తలు వికలాంగులు శనివారం ఉదయం 8 గంటల లోపు అనంతపురం జనరల్ హాస్పిటల్ మార్చిరి దగ్గరికి చేరుకోవాలని విహెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తెలియజేశారు.

# ఏ.ఆర్ సాయుధ బలగాల పరేడ్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్



అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)

జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %శ్రీూ% గారు అనంతపురం, అనంతపురం రూరల్ సబ్ డివిజనన్ల సిబ్బంది, ఏ.ఆర్ సాయుధ బలగాల పరేడ్ ను తనిఖీ చేశారు

ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ఫిజికల్ ఫిట్నెస్ కల్గి ఉండాలి. చక్కగా యూనిఫాం ధరించి ప్రజలతో మంచి సంబంధాలు కల్గి ఉండాలి. అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యం మెరుగదల మరియు ఫిజికల్ ఫిట్నెస్ కోసం ప్రతీరోజూ గ్రౌండు, ప్రాక్టీస్ వదలకూడదు

మీ ఆరోగ్యం బాగుంటునే మీ కుటుంబం కూడా బాగుంటుందని గుర్తుంచుకోవాలి. ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢంగా ఉంటేనే విధుల్లో సమర్థవంతంగా పని చేయవచ్చు. .

ఎస్కార్టు, గార్డు, తదితర విధులలో నిత్యం అప్రమత్తంగా ఉండాలి. ఏ చిన్న పొరపాటు, నిర్లక్ష్యం చేపట్టినా పోలీసుశాఖ ప్రతిష్ట దిగజారే అవకాశముందని సూచనలు

ఆతర్వాత... సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధుల్లో మరియు ఆరోగ్య, విద్య, తదితర అంశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు... సిబ్బంది నుండీ గ్రీవెన్స్ స్వీకరించారు

ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, ఎస్ మహబూబ్ బాషా, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ , ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, దితరులు పాల్గొన్నారు

## సిఐ కరుణాకర్ అసత్య ఆరోపణలు మానుకోకపోతే బుద్ధి చెప్తాం : ఎమ్మార్పీఎస్.ఓబులేసు



శింగనమల, నవంబర్ 8 (అనంత ప్రభ)

బుక్కరాయసముద్రం కేంద్రంలో సీఐ కరుణాకర్ పనిచేస్తున్నాం కొంతమంది అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారు. మీడియా పేరుతో, రాజకీయ పార్టీల పేరుతో మాదిగ సామాజిక వర్గానికి చెందిన కరుణాకర్ బెదిరించడం సరికాదు. ఇలాంటివి పునరావృతం అయితే బెదిరింపులకు పాల్పడుతున్న వారికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నాం. పోలీసుశాఖలో సీఐ కరుణాకర్.ఉద్యోగం లోకి జాయిన్ అయి అంచెలంచలుగా ఎదిగి తన ఉద్యోగ జీవితంలో ఎటువంటి మచ్చ లేకుండా విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నటువంటి కరుణాకర్ ఇబ్బంది పెట్టడం మానుకోవాలని హితవు పలుకుతున్నాం. అంతేకాకుండా శింగనమల నియోజకవర్గంలో మాదిగ ఉద్యోగులకు ఎటువంటి ఆటంకాలు కల్పిస్తే ఊరుకునేది లేదని వెంటనే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నాం.

చిన్న జలాలపురం ఓబులేసు మాదిగ, శింగనమల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు

## 12న జరిగే మాదిగ మహిళా సమాఖ్యసదస్సును జయప్రదం చేయండి



ఉరవకొండ , నవంబర్ 8 (అనంత ప్రభ)

ఉరవకొండ దేవమ్మ, గౌరమ్మ ఎం ఎం యస్ జిల్లా నాయకులు ఆధ్వర్యంలో శ్రీరామిరెడ్డి కాలనిలో సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులు గా

డాక్టర్ సామ్రాట్ కే. బి.మధు ఎం ఆర్ పీ యస్ జాతీయ నాయకులు , ఎం ఎస్ పీ ఉమ్మడి అనంతపురం జిల్లానాయకులు జెగ్గుల స్వాతంత్ర కుమారి జిల్లా అధ్యక్షులు శ్యాంతి కుమారి ఎం యస్ పీ జిల్లా అధ్యక్షులు పద్మావతిఎం యం యస్ అనంతపురం నగర అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతు వర్గీకరణ విజయ రథ సారథి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారు ఈ నెల 16 న ఉమ్మడి అనంతపురం జిల్లాకు సుప్రీం కోర్ట తీర్పు తరువాత మొదటి సారిగా మాదిగల ఆత్మీయ సదస్సు కు విచేస్తున్న సందర్బంగా మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు శ్రీమతి చౌటిపల్లి విజయమాదిగ, శ్రీమతి నాంబురి తబితా, శ్రీమతి ఆలపాటి కరుణ మాదిగ రాష్ట్ర నాయకులుమాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొనే మాదిగల ఆత్మీయ సదస్సు ను జయప్రదం చేయడానికి సన్నాహక సదస్సు నిర్వహించడానికి అనంతపురం వస్తున్న సందర్బంగా సదస్సును జయప్రదం చేయడానికి ఉరవకొండ నియోజకవర్గం లోని మాదిగ మాదిగ ఉపాకులాల మహిళాలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పీ జిల్లా అధ్యక్షులు శాంతి కుమారి, నగర అధ్యక్షులు పద్మావతి, అమిద్యాల దేవమ్మ, గౌరమ్మ, దుర్గమ్మ, యల్లమ్మ,శ్రీరామిరెడ్డి కాలనీ గ్రామా మహిళలు పాల్గొన్నారు

## బంజారాల సంస్కృతి నేటి తరానికి ఆదర్శవంతమైనది మాంసానికి దూరమైతేనే బంజారాలకు సముచిత స్థానం



ఉరవకొండ , నవంబర్ 8 (అనంత ప్రభ)

సింధు నాగరికత నుంచి ప్రారంభమైన బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కూడా ఆదర్శవంతంగా నిలుస్తుందని సనాతన ధర్మాన్ని అనుసరిస్తూ నాగరిక జీవనానికి ప్రతిబింబంగా నిలిచినదే బంజారాల సంస్కృతి అని బంజారా సంఘం ప్రతినిధి ఎస్ కె సుబ్రహ్మణ్యం నాయక్ పేర్కొన్నారు శుక్రవారం కార్తిక మాసం భోగ్ మహోత్సవాల పురస్కరించుకొని సామా సంగ్ మహారాజ్ పూజ లు నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతరం బంజారా సంస్కృతిని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సమాజంలో అశాంతి అధర్మం నెలకొని ఉన్న తరుణంలో సామా సంగ్ సేవాలాల్ మహారాజ్ మీటు భూక్య హాథిరాం బాబా లక్కీస బంజారా బంజారా భూక్య బనానాయక్ తదితరులు తమ ధర్మ బోధనల ద్వారా బంజారా జాతిని జాగృత పరిచారని నాగరికత జీవనం గడుపుతూ పర్యావరణ పరిరక్షణ వైజ్ఞానిక ధర్మాన్ని కాపాడుకుంటూ వచ్చారని బంజారా లు ఉన్నత విద్యలు అభ్యసించినప్పటికీ తమ సంస్కృతి సాంప్రదాయాలను మరువరాదని ఆదర్శవంతమైన సంస్కృతిని కాపాడుకొనుటకు ప్రతి ఒక్కరూ శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యావంతులై మత్తుకు మాంసానికి దూరమైనప్పుడు బంజారాలకు సమాజంలో సముచితమైన గౌరవం లభిస్తుందని తెలియజేశారు

ఉదయం సామా సంగ్ మహారాజ్ గాదిని ప్రదర్శనగా నిర్వహించి భక్తిశ్రద్ధలతో పురవీధులందు పూజలు నిర్వహించారు అనంతరం సామాసం మహారాజ్ కీర్తనలు సామా సంగ్ బోధించిన కాలజ్ఞాన తత్వాన్ని గేయాల రూపంలో వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరికి శాంతి లభించేలాగా ఆశీర్వదించాలని పూజలు నిర్వహించారు అనంతరం అన్న సేవా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం బంజారా సంఘం నేతలు, కేశవ నాయక్ దాసు నాయక్ తులసీదాసు నాయక్ మహేష్ నాయక్ ఉమాపతి నాయక్ ఊదా నాయక్ దేవల నాయక్ ఆలా నాయక్ నారాయణ నాయక్ లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు మూడు రోజులపాటు రూపా నాయక్ తండాలో నిర్వహిస్తున్న కార్తీక మాసం పూజలకుగాను సరిపడు సామాగ్రిని పి రవీంద్రా నాయక్ రమావత్ దక్యా నాయక్ గావడి వీరనారాయణ స్వామి నాయక్ సమకూర్చారు ఈ సందర్భంగా సేవాలాల్ సామా సాంగ్ ఆశీర్వాదం వారిపై ఉండాలని గ్రామ ప్రజలు వారిని అభినందిం చారు.

## వీరశైవ లింగాయత్లను ఓ బీ సీ లో చేరడానికి అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలి



ఉరవకొండ , నవంబర్ 8 (అనంత ప్రభ)

ఉరవకొండ వీరశైవ కల్యాణ మంటపం నందు తాలూకా వీరశైవ సమాజం తరుపున ఆంధ్ర ప్రదేశ్ లో వీరశైవ లింగ బలిజ లను 27% ఓ బీ సీ లో చేర్చడానికి అసెంబ్లి తీర్మానం చేయాలని తీర్మాణించడం జరిగింది ఈ సందర్భంగా వివిధ గ్రామాలనుంచి వచ్చిన వీరశైవ సభ్యులు మాట్లాడుతు ఇప్పటికే అనంతపురం జిల్లాలో మరియు కర్నూల్ జిల్లాలో ఓ బీ సీ సాధన కమిటీ సబ్యులు ఎంపీ లకు ఎమ్మెల్యే లకు వినతి పత్రా ల ద్వారా ఒత్తిడి తేవడం జరుగుతుంది కాని ఓ బీ సీ సాధన కోసం గ్రామాలు మండలాలు నియోజక వర్గ ,జిల్లా కేంద్రాలు లో వీరశైవులందరిని చైతన్యం చెయ్యాలని ఇప్పుడు ప్రస్తుతం ఈనెల 11 వ తేది నుండి 11 రోజులు జరిగే అసెంబ్లీ సమావేశాలలో వీరశైవ లింగాయత్ లను ఓ బీ సీ లో చేర్చడానికి రాష్ట్ర ప్రభత్వంపై ఒత్తిడి చేయలని తెలిపారు. ఈసందర్బంగా అఖిలభారత వీరశైవ సభ్యులు టి మల్లికార్జున మరియు తాలూకా వీరశైవ సబ్యులు పి నాగన గౌడ్,,పి నిరంజన్ గౌడ్ ,దేశాయ్ గంగాధర్, జె బొజ్జప్ప మట్టం వీరేష్ , మల్లికార్జున దేశాయివీరేష్ ,పాటిల్ రాజశేఖర్,,సత్యనారాయణ మరియు వివిధ గ్రామ వీరశైవ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు వివాహానికి హాజరైన



శింగనమల, నవంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పెన్నోహోబిలం లో జరిగిన వివాహానికి హాజరై వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొండి పోగుల ఎర్రి స్వామి సింగనమల మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బెందల సాయి శంకర్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ మరియు శ్రీనాథ్ వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు

## శింగనమల మండల కేంద్రంలోని యాదవుల కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



శింగనమల, నవంబర్ 8 (అనంత ప్రభ)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు మరియు శింగనమల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాలు మేరకు శింగనమల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎం ఎర్రస్వామి యాదవ్, జెల్లీ బాలరాజు యాదవ్, తిప్పయ్య, ఆంజనేయులు, జిల్లా తెలుగు యువత మాజీ కార్యదర్శి కాయల రాజశేఖర్ యాదవ్, మహేష్ యాదవ్, భరత్ యాదవ్, శివ యాదవ్, అఖిల్ యాదవ్, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది,

## అపరిశుభ్రత తొలగింపు - అనంత ప్రభ వార్తకు స్పందన



ఉరవకొండ , నవంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం బళ్లారి జాతీయ రహదారిలో నేషనల్ హైవే అథారిటీ వారు శుక్రవారంబల్బు అమరిక పనులను చురుగ్గా చేపట్టారు.రాములమ్మ దేవస్థానం వద్ద నుంచి బళ్లారి మార్గానికి వెళ్లే రాయంపల్లి రాస్తా దాకా ఇరువైపులా బల్బులు క్రేన్ల సాయంతో చకచకా అమర్చుతున్నారు.

గత నాలుగు సంవత్సరాలు నేషనల్ హైవే అథారిటీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రాత్రిపూట చీకట్లోమలుపుల వద్ద అనేక రోడ్డు ప్రమాదాలకు గురై పలువురు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి.

అధికారులు టోల్ టాక్స్ మాత్రం ముక్కు పిండి వసూలు చేస్తూ, రహదారి మార్గంలో బల్బుల్లో ఏర్పాటులో పూర్తిగా చోద్యం చూశారు.

దీంతో పట్టణ శివార్లు జాతీయ రహదారుల్లో విద్యుత్ లేక డ్రైవర్లు పడరాని పాట్లు పడ్డారు అయితే అధికారులకు చీమకుట్టినట్టైనా లేకపోయింది. అధికారులు విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో కొంతకాలం విద్యుత్ కోత విధించారు. ఇప్పటికీ విద్యుత్ బకాయిలు చెల్లించాల్సిన అవసరం ఉందనే భావన సర్వత్రావెళ్ళు వెత- త్తోంది . ఈ విషయాలు' మన జన ప్రగతి' వరుస కథనాలను ప్రచురించింది. అయినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారు. ఇటీవల రాత్రి పూట జాతీయ ప్రధాన రహదారుల్లో అధిక ప్రమాదాలు చేసుకున్నాయి ఎస్ఆర్సి కన్స్ట్రక్షన్ వారు బల్బులు బిగించారు. దీంతో రెండు మూడు రోజుల్లో ఉరవకొండ0త వెలుగులు చిమ్మనున్నాయి. పట్టణవాసులు వాహన చోదకుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు


## సిపిఎం మండల కార్యదర్శిగా విరుపాక్షి ఎంపిక



ఉరవకొండ , నవంబర్ 8 (అనంత ప్రభ)

నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలంలో జనార్ధన స్వామి దేవస్థానం దగ్గర సిపిఎం పార్టీ మహాసభ జరిగింది. 7 మందితో సిపిఎం నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు.మండల నూతన కార్యదర్శిగా నూతన కార్యదర్శిగా గూళ్య పాలెం విరూపాక్షిని నియమించడం జరిగింది. దీర్ఘకాలంగా పార్టీలో ఉంటూ ఎన్నో ఉద్యమాల్లో చురుకైన కార్యకర్త నాయకుడిగా విరుపాక్షి పనిచేశారు ఈ కార్యక్రమంలో చాబాల సుధాకర్ పెద్దన్న మునెమ్మ ఓబుళపతి ప్రకాష్ సుధాకర్ సభ్యులు పాల్గొన్నారు

## గవి మఠంలో 18న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



ఉరవకొండ , నవంబర్ 8 (అనంత ప్రభ)

ఈనెల 18వ తేదీన గయిమట సంస్థానంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కళ్యాణ చిన్న మల్లప్ప సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తారు. శాస్త్ర చికిత్సకు అవసరమైన వారికి పుష్పగిరి కంటి ఆసుపత్రి వారుకడపలో నిర్వహిస్తారు. కంటి ఆపరేషన్లు పరీక్షలు పూర్తిగా ఉచిత ఆరోగ్య సేవా కార్యక్రమం ఇది. కంటి నిపుణుల సలహాతో కంటికి ఉచిత లింక్స్ కూడా అమరుస్తారు.ఈ సదా అవకాశాన్ని వినియోగించు కోవాలని కల్యాలా చిన్న మల్లప్ప తెలిపారు. సెల్ : 8073002964,/9949238014/9740767564.

## విడపనకల్ పంచాయతీ సెక్రెటరీ సెల్ చోరీ.

ఉరవకొండ , నవంబర్ 8 (అనంత ప్రభ)

నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండల కేంద్రంలో పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న మహబూబ్ బాషా మొబైల్ చోరీకి గురి కావడం (దొంగలించడం)జరిగింది.వెంటనే సెక్రెటరీ ఆ మొబైల్ నెంబర్ను బ్లాక్ కూడా చేయించడం జరిగింది.కానీ వాట్సప్ రన్నింగ్ లో ఉండడం చేత,ఆ మొబైల్ లో ఉన్న కాంటాక్ట్స్ కు ఎమర్జెన్సీ అంటూ,అత్యవసరమంటూ తమ తోటి ఉద్యోగులకు,మిత్రులకు మెసేజ్లు పంపిస్తూ డబ్బును అడగడం చేస్తున్నారు.కావున ఈ విషయాన్ని అందరూ గమనించి ఎవరూ కూడా డబ్బును పంపియవద్దు అని సెక్రటరీ విడుదల చేసిన ఓ ప్రకటన లో తెలిపారు.ఒకవేళ ఎవరైనా డబ్బును పంపించినట్లయితే వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేసి వెంటనే ఆ డబ్బును హెూల్డ్ లో పెట్టించండి.కావున ఈ విషయాన్ని గమనించి ఎవరు కూడా డబ్బును పంపియవద్దని మరిమరి సెక్రటరీ మహబూబ్ బాషా విజ్ఞప్తి చేసారు.

AP 4PG 09 11 2024 SATURDAY qxp_Layout 1 08-11-2024 11:25 PM Page 3











## బరువు తగ్గాలనుకునే వారికి మునగాకు పొడి దివ్యౌషధం



మునగలో విటమిన్లతో పాటు లవణాలు, యాంటీ యాక్సిడెంట్లు సమృద్ధిగా వుంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ మంచి ఔషధం. మునగాకుల్లో వుండే 46 రకాల సహజ యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధిత వ్యాధుల్ని, అల్జీమర్స్, అల్సర్లను అదుపు చేస్తాయి. కీళ్ళనొప్పులను తగ్గించడంలోను మునగ ముందుంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

మునగ గాయాలను త్వరగా మానేలా చేస్తుంది. పోషకాహారం తగినంత అందని బాలింతలకు గర్భిణీలకు మునగాకు పొడి దివ్యౌషధంలా పనిచేస్తుంది. మునగాకులో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగాకును రోజూ ఆహారంలో చేర్చుకోవాలి.

ఎండిన మునగ గింజల పొడి.. నీటిలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు. సుగంధ ద్రవ్యాలు, నూనెల తయారీలోను ఉపయోగిస్తారు.

## నిమ్మ ఆకుల్లో ఔషధ గుణాలు..



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## కాలేయానికి అద్భుత ఔషధం గుమ్మడికాయ



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## గులాబీ ఔషధ గుణాలు, ఇవి తెలుసా?



పువ్వుల్లో అందమైన పువ్వు గులాబీ అని వేరే చెప్పక్కర్లేదు. ఈ గులాబీ అందానికే కాదు ఔషధంగా కూడా మేలు చేస్తుంది. గులాబీలో ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి.
చర్మం ఎరుపుదనాన్ని, కమిలినట్లుండే చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. అంటువ్యాధులను నివారించడానికి, చికిత్స చేయడానికి సు– ·యపడుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. కోతలు, మచ్చలు, కాలిన గాయాలను నయం చేస్తుంది. మానసిక స్థితిని దృఢపరుస్తుంది. తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇవే కాకుండా%ా% బాదంపాలతో గులాబీ రేకులు కలిపి తీసుకుంటుంటే రక్తపోటు తగ్గిపోతుంది. గులాబీ రేకుల్ని కొబ్బరి నూనెతో కలిపి వేడిచేసి చల్లారిన తర్వాత తిలకంగా పెట్టు కుంటే మెదడు చల్లబడటమే కాక జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గులాబీలని హృద్రోగులు ఉన్న ప్రదేశంలో ఉంచితే వాటి నుంచి వచ్చే పరిమళం రోగాన్ని ఉపశమింప చేస్తుంది. గులాబీ పువ్వుల నుండి ఆవిరి ద్వారా తీయబడిన నూనె, గులాబీ అత్తరుని పరిమళ ద్రవ్యాలలో కొన్ని శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ నూనె నుండి తయారయ్యే రోజ్ వాటర్‌ను వాడటం మనకు తెలిసిన విషయమే. గులాబీ పండ్ల నుండి తయారయ్యే గులాబీ పండు గింజ నూనెను, చర్మ మరియు సౌందర్య సంబంధ ఉత్పత్తులలో వాడుతారు.

## కాఫీ మిమ్మల్ని కాపాడుతుంది - రోజుకు ఇన్ని కప్పులు తాగితే ఆ రోగాలన్నీ పరార్



కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల చాలా నష్టాలున్నాయని ఇప్పటివరకు ప్రాచుర్యంలో ఉన్న మాట. కాఫీ, టీలు చెడు అలవాట్లుగా కూడా పరిగణిస్తారు. "కనీసం కాఫీ అలవాటు కూడా లేదు" అని ఎటువంటి చెడు అలవాట్లు లేకపోవడానికి గుర్తుగా చెబుతుంటారు. అయితే ఈ వాదలన్నింటికి తెర దించే రోజు త్వరలో రాబోతోందని కొత్త అధ్యయనాలు చెబుతున్నాయి. అసలు కాఫీ ఎలా, ఎంత మోతాదులో తాగాలో తెలుసుకుందాం.

◉ రోజుకు మూడు కప్పుల కాఫీ వల్ల అనారోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని స్వీడన్ నిపుణులు తెలుపుతున్నారు.

◉ రక్తంలో ఎక్కువ స్థాయిలో కెఫిన్ ఉన్నపుడు స్థూల కాయం, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాలు తగ్గుతాయట.

క్యాలరీలు లేని కెఫిన్ కలిగిన పానీయాలు బరువు తగ్గించడంలో మంచి ఫలితాలను ఇస్తాయట. కానీ ఈ విషయం గురించి మరింత విపులంగా పరిశోధన సాగాలని స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ సుసన్నా లార్సన్ అభిప్రాయపడ్డారు. వారి పరిశోధనల్లో కెఫిన్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలిందని లారెన్స్ వివరించారు.

ఇండిపెండెంట్ గా కొంత మంది నిపుణుల చేసిన అధ్యయనాల్లో ఈ ఫలితాలకు బలాన్నిచ్చే ఆధారాలు లభించాయట. కెఫిన్ శరీరంలో జీవక్రియలను 3 నుంచి 11 శాతం వరకు పెంచుతుందని ఈ అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, స్థూల కాయ సమస్యలు చాలా పెద్ద హెల్త్ బర్డెన్ గా పరిణమించాయి. స్థూలకాయం డయాబెటిస్ కి మూల కారణం కావచ్చు కూడా.

కాఫీ శరీరంలో కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు తగ్గడం వల్ల డయాబెటిస్ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల నిజంగానే స్లిమ్ గా ఉండగలరా అనే విషయాన్ని భవిష్యత్తులో జరిగే పరిశోధనలు కచ్చితంగా నిర్ధారిస్తాయని ఈ అధ్యయనంలో పనిచేసిన ఇంపీరియల్ కాలేజ్ లండన్‌లోని క్లినికల్ సైంటిస్ట్ డాక్టర్ డిపెండర్ గిల్ వివరించారు.

బరువు తగ్గొచ్చనే ఆశతో కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కెఫిన్ తో వచ్చే దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఎప్పటికి పొంచి ఉంటుందని కూడా డాక్టర్ గిల్ అంటున్నారు. "కాఫీ వినియోగం పెరిగితే కొంత మందిలో నిద్ర సమస్యలు రావచ్చు. కొంత మందిలో పాల్పిటేషన్లు కలిగించవచ్చు, ఈ అధ్యయనాన్ని అనుసరించి కాఫీ వినియోగం పెంచడం అంత మంచిది కాదు" అని డాక్టర్ గిల్ సలహా ఇస్తున్నారు. ఇక ముందు ఈ విషయం మీద జరిగే పరిశోధనలకు వారి అధ్యయనం మార్గదర్శనంగా ఉంటాయని అంటారు.

## టమాటో సూప్ ఆరోగ్యానికి ఎంతో మంచిది

కావాల్సిన పదార్థాలు
టమోటా – పావు కిలో
బిర్యానీ ఆకు – ఒకటి
అల్లం తరుగు – అరస్పూను
పచ్చిమిర్చి – ఒకటి
ఉప్పు – రుచికి సరిపడా
గరం మసాలా – అర స్పూను
వెల్లుల్లి తరుగు – అర స్పూను
జీలకర్ర – అర స్పూను
నూనె – ఒక స్పూను
కొత్తి మీర తరుగు – ఒక స్పూను

టమాటోలలో పోషకాలు అధికం వీటిని తినడం వల్ల శరీరానికి అన్ని విధాలా మంచిది. టమాటో సూప్‌ను అప్పుడప్పుడు చేసుకుని తింటే ఎంతో మంచిది. వైరల్ ఫీవర్లు వస–్తున్న కాలంలో టమాటో సూప్ తాగడం చాలా ముఖ్యం. జలుబు, దగ్గు కూడా ఈ సూప్ వల్ల తగ్గుతుంది. ఇది కేవలం పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. చేయడం కూడా చాలా సులువు. పెద్దగా కష్టపడక్కర్లేదు. ఒకసారి ప్రయత్నించి చూడండి.



తయారీ ఇలా
1. టమోటోలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి.
2. స్టవ్ పై కళాయి పెట్టి టమోటో ముక్కలు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి, ఉప్పు వేసి మగ్గించాలి.
3. కళాయితే మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.
4. తరువాత మూత తీసి గరం మసాలా కూడా వేయాలి.
5. ఈ మిశ్రమాన్ని మీడియం మంట మీద 20 నిమిషాల పాటూ ఉడికించాలి.
6. మరొక కళాయిలో అరస్పూను వేసి జీలకర్ర, బిర్యానీ ఆకు వేసి వేయించాలి.
7. ఆ మిశ్రమాన్ని టమాటో గుజ్జులో వేయాలి. పైన కొత్తిమీర తరుగును చల్లాలి.

ఆరోగ్యానికి....
టమోటోలలో మన శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ టమోటో సూప్ బ్రేక్ ఫాస్ట్ సమయంలో తిన్నా మంచిదే. ఈ సూప్‌ను తరచూ తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న టాక్సిన్లను తొలగిస్తుంది. క్యాన్సర్ తో పోరాడే శక్తి శరీరానికి ఇస్తుంది. టోమాటోలు, మసాలా దినుసులతో రూపొందించే ఈ సూప్ గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. మధుమేహం ఉన్న వారికి ఈ సూప్ మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు, మెదడు వ్యాధులు ఉన్న వారు టమోటో సూప్ తరచూ తాగితే ఎంతో మేలు. మహిళలు కచ్చితంగా ఈ సూప్ తాగాలి. ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. టొమాటోలో ఉండే లైకోపీన్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లైకోపీన్ వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

## తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?

వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వరం తాటి ముంజలు. వీటినే ఐస్ యాపిల్స్ అంటుంటారు. వేసవి కాలంలో మాత్రమే ఇవి లభిస్తాయి. విటమిన్లు, కేలరీలు అధికంగా ఉండే వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి చలువ చేస్తాయి. వీటిని వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కల్తీ లేకుండా మనకు లభించేవి ఇవొక్కటేనని, కాబట్టి వీటిని తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్పరస్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయి.

ముఖంపై మొటిమల నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలను తినాలి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఎముకలను ధృఢంగా చేస్తాయి. కొవ్వును కరిగిస్తాయి. శరీర బరువును తగ్గించడంలో తోడ్పడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్నిస్తాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతలు తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాలేయ సంబంధిత సమస్యలు





తగ్గుతాయి. శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగించడంలో దోహదపడటంతోపాటు కేన్సర్ కణాల నిరోధానికి బాగా ఉపయోగపడతాయి.

వేసవిలో ఎండలవల్ల సహజంగా వచ్చే విరేచనాలు, అలసట, నీరసం, వాంతులు తాటి ముంజలు తినడం వల్ల తగ్గుతాయి. ట్యూమర్, బ్రెస్ట్ కేన్సర్ కణాలను అభివృద్ధి చేసే పెట్రో కెమికల్స్, ఆంథోసైనిన్ లాంటి వాటిని ముంజలు నిర్మూలిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రిన్లను సమతూకం చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో తోడ్పడతాయి.

# నెట్ చీరలో అందాల గాలం .. జాన్వీ వలకి చిక్కారో అంతే సంగతులు



అతిలోక సుందరి , దివంగత శ్రీదేవి , బాలీవుడ్ బడా ప్రొడ్యూసర్ బోనీ కపూర్ దంపతుల పెద్ద కుమార్తె జాన్వీ కపూర్. హిందీ పరిశ్రమలోని పెద్ద ఫ్యామిలీకి చెందిన వ్యక్తే అయినా ఆమెకు అవకాశాలు అంత తేలిగ్గా దక్కలేదు. ఇందుకోసం ఆమె ఎంతో కష్టపడ్డారు, అవమానాలు భరించారు. కానీ విమర్శలు ఎదుర్కొన్న చోటే గెలిచి తన సత్తా చాటారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే జాన్వీ కపూర్ తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ వివరాల్లోకి వెళితే..

1997 మార్చి 6న ముంబైలో జన్మించారు జాన్వీ కపూర్. నగరంలోనే చదువుకున్న ఆమె అనంతరం అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న లీ స్ట్రాస్‌బెర్గ్ థియేటర్ అండ్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో నటనలో శిక్షణ తీసుకుని అన్ని అంశాలపై పట్టు సాధించారు. జాన్వీ కపూర్‌ని హీరోయిన్‌గా చూడాలని శ్రీదేవి ఎంతో ఆశపడ్డారు. ఇందుకోసం ఎన్నో జాగ్రత్తలు తీసుకుని ఓ నటికి ఏమేం కావాలో అన్ని సమకూర్చి ఆమెను తీర్చిదిద్దారు. కానీ కూతురిని తెరపై చూడకుండానే శ్రీదేవి తిరిగిరాని లోకాలకు తరలిపోయారు.

2018 ఫిబ్రవరి 24న దుబాయ్‌లో శ్రీదేవి కన్నుమూశారు. అప్పటికి జాన్వీ హీరోయిన్‌గా నటిస్తోన్న డెబ్యూ మూవీ ధడక్ చిత్రీకరణ, పోస్ట్ ప్రొడక్షన్ ఇంకా పూర్తి కాలేదు. కరణ్ జోహార్ నిర్మాతగా శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2018 జూలై 20న విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. తల్లి శ్రీదేవి ఆశయ సాధన కోసం జాన్వీ ఎంతో శ్రమించారు. ఘోస్ట్ స్టోరీస్, గుంజన్ సక్సెనా : ది కార్గిల్ గర్ల్, రూహి, గుడ్ లక్ జెర్రీ, మిలి, బవాల్, రాకీ ఔర్ రాణి కీ ప్రేమ్ కహానీ, మిస్టర్ అండ్ మిసెస్ మహి, ఉల్జా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు.

తల్లి కోరిక మేరకు దక్షిణాదిలోనూ ఎంట్రీ ఇవ్వాలని జాన్వీ కపూర్ తీవ్రంగా ప్రయత్నించారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో తెరకెక్కిన పలు చిత్రాల్లో హీరోయిన్‌గా జాన్వీ పేరు తెరపైకి వచ్చింది. కానీ అవన్నీ పుకార్లుగానే మిగిలిపోయాయి. చివరికి కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కిన దేవరలో జాన్వీ హీరోయిన్‌గా అవకాశం అందుకున్నారు. బాలీవుడ్‌లో గత కొన్నేళ్లుగా హిట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న జాన్వీకి దేవర రూపంలో సాలిడ్ హిట్ దొరికింది. అందం విషయంలో తల్లికి ఏమాత్రం తగ్గని నిరూపించుకున్న జాన్వీ కపూర్ నటిగా సరైన రోల్ కోసం వెయిట్ చేస్తున్నారు.

అయితే దేవర 2లో జాన్వీ కపూర్‌కు మంచి స్కోప్ ఉంటుందని ఫిలింనగర్ టాక్. దేవర సెకండ్ పార్ట్‌తో పాటు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ – బుచ్చిబాబు కాంబినేషన్‌లో తెరకెక్కనున్న మూవీలోనూ జాన్వీ కపూర్‌కు హీరోయిన్‌గా ఛాన్స్ దక్కిన సంగతి తెలిసిందే. ఇక భక్తి భావం ఎక్కువైన జాన్వీ కపూర్ .. తరచు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటూ ఉంటారు. తాజాగా హైదరాబాద్ మధురానగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే జాన్వీ కపూర్ .. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ వైరల్ అవుతోంది. నెట్ శారీలో నాభి, నడుము అందాలు చూపిస్తున్న ఫోటోలు చక్కర్లు కొడుతున్నాయి. ఇంకేందుకు ఆలస్యం ఈ ఫోటోలపై మీరూ ఓ లుక్కేయండి.




# మెగాస్టార్ అంటే పిచ్చి ప్రేమ .. చిరు తాగిన టీ కప్‌ని షోకేస్‌లో పెట్టి, ఈ కమెడియన్ రూటే సెపరేట్!






దివంగత నేరెళ్ల వేణుమాధవ్ స్ఫూర్తితో ఎంతోమంది మిమిక్రీ కళాకారులు తెలుగునాట సత్తా చాటారు. వారిలో శివారెడ్డి ఒకరు. ఈ తరంలో మిమిక్రీ అనగానే వెంటనే గుర్తొచ్చే పేరు శివారెడ్డి. ఎన్నో సినిమాల్లో, వేదికలపై ఎందరో ప్రముఖుల గొంతును మిమిక్రీ చేసి నవ్వులు పూయించి మిమిక్రీనే ఇంటిపేరుగా మార్చుకున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా పాటలతో, కామెడీతో , మిమిక్రీతో , డ్యాన్సులతో ప్రేక్షకులను అలరిస్తున్నారు శివారెడ్డి. కొన్ని సినిమాల్లోనూ నటించి నటుడిగానూ సత్తా చాటారు.

తెలంగాణలోని రామగుండం పట్టణానికి చెందిన శివారెడ్డి దాదాపు 100 సినిమాలలో నటించడంతో పాటు దాదాపు 6 వేల స్టేజ్ షోలు ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని పలు నగరాలు, విదేశాల్లోనూ శివారెడ్డి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. పలు టీవీ ఛానెల్స్‌లో యాంకర్‌గానూ పనిచేసిన శివారెడ్డి తర్వాత ఎందుకో వెనుకబడ్డారు. మీడియాకు దూరంగా ప్రశాంతంగా జీవిస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన వ్యక్తిగత, సినిమా, మిమిక్రీకి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు.

మెగాస్టార్ చిరంజీవి అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనను ఇన్స్పిరేషన్‌గా తీసుకునే తాను మిమిక్రీ, సినిమాలలోకి ఎంట్రీ ఇచ్చినట్లు ఎన్నో వేదికలపై చెప్పారు శివారెడ్డి. ఈ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మరోసారి చిరంజీవిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్‌ను శివారెడ్డి ఎంత ప్రాణంగా ప్రేమిస్తారో ఈ వీడియో చూస్తే తెలుస్తోంది. సదరు ఛానెల్ ప్రతినిధికి తన ఇంట్లో తాను గెలుచుకున్న అవార్డులు, ట్రోఫీలను చూపించారు శివాజీ. ఈ క్రమంలో షోకేస్‌లో కనిపించిన కప్పు అందులో పెట్టిన స్టార్ వెరైటీగా అనిపించి సదరు మీడియా ప్రతినిధి ఇదేంటని అడుగుతాడు.

ఇది మెగాస్టార్ చిరంజీవి తాగిన టీ కప్పు అని.. ఆయన సగం టీ తాగిన తర్వాత ఆ కప్పు అడిగి నేను తాగానని, తర్వాత కప్పుని అడిగి ఇంటికి తెచ్చుకుని షోకేస్‌లో పెట్టుకున్నానని శివారెడ్డి తెలిపారు. దాదాపు 20 ఏళ్ల నుంచి ఈ కప్పును భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నానని చెప్పగా.. లక్షలు ఇచ్చినా ఎవరికీ ఈ కప్పును ఇవ్వనని తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. చిరంజీవిపై శివారెడ్డి ప్రేమను చూసి మెగా ఫ్యాన్స్ ముచ్చటపడుతున్నారు.

# ఇండియాను గడగడలాడించిన గ్యాంబ్లర్‌తో మట్కా, ఎవరీ మట్కా కింగ్?





ప్రేమకథలు, హార్రర్, సస్పెన్స్, థ్రిల్లర్, క్రైమ్ , సోషియో ఫాంటసీ సినిమాలు తీసి తీసి బోర్ కొట్టిందో ఏమో కానీ మేకర్స్ వాస్తవిక సంఘటనలు , బయోపిక్స్, రియల్ స్టోరీస్, పీరియాడికల్ డ్రామాలు రూపొందిస్తున్నారు. అఫ్‌కోర్స్ జనం కూడా వాటినే ఎక్కువగా ఇష్టపడుతున్నారు. క్రైమ్ వరల్డ్‌లో డాన్‌లుగా వెలుగొందిన వారి జీవిత కథలు సినిమాలుగా వస్తున్నాయి. తాజాగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన మట్కా సైతం ఓ నేర సామ్రాజ్యాన్ని ఏలిన వ్యక్తి కథగా తెలుస్తోంది. ఈ వివరాల్లోకి వెళితే..

పలాస 1978, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య, మెట్రో కథలు, శ్రీదేవి సోడా సెంటర్, కళాపురం వంటి వెరైటీ సినిమాలు తీసి టాలెంటెడ్ డైరెక్టర్‌గా ప్రూవ్ చేసుకున్న కరుణ కుమార్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ నటించిన మూవీయే మట్కా. కరుణ కుమార్ సినిమా అంటే ఏదో డిఫరెంట్ సబ్జెక్ట్ ఉంటుందని ప్రేక్షకుల మైండ్‌లో బలంగా నాటుకుపోయింది. ఈ నేపథ్యంలోనే మట్కాలోనూ ఆయన ఏదో ఒక స్పెషాలిటీ చూపించడానికి ట్రై చేశారంటూ ఫిలింనగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి సంయుక్తంగా మట్కాను నిర్మించారు. ఈ మూవీలో వరుణ్ తేజ్ సరసన మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి, సలోని, రవిశంకర్, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. నవంబర్ 14న మట్కా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పోస్టర్లు, వరుణ్ తేజ్ గెటప్, లుక్‌కు ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చింది.

1958–82 సంవత్సరాల మధ్య దాదాపు 25 పాతికేళ్ల పాటు విశాఖపట్నంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా పీరియాడికల్ మూవీగా మట్కాను తెరకెక్కిస్తున్నారు కరుణ కుమార్. ఆ ఏరియాలో మట్కా గ్యాంబ్లర్‌గా పోలీసులకు, ప్రభుత్వానికి నిద్ర లేకుండా చేసిన వాసు అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా మట్కాను తెరకెక్కించారు కరుణ కుమార్. అయితే ఇది వాసు కథ కాదని.. 1960వ దశకంలో భారతదేశాన్ని గడగడలాడించిన మట్కా కింగ్ రతన్ ఖత్రీ జీవిత కథ ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించినట్లుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

అవిభక్త భారతదేశంలోని కరాచీలో (ప్రస్తుతం పాకిస్తాన్) జన్మించిన రతన్ .. దేశ విభజన అనంతరం ముంబైకి వలస వచ్చాడు. 1962లో బొంబే కేంద్రంగా మట్కా గ్లాంబ్లింగ్ ప్రారంభించిన అతను తన నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా విస్తరించాడు. సెల్‌ఫోన్, ఇంటర్నెట్ వంటి మాధ్యమాలు లేని ఆకాలంలో బెట్టింగ్ సామ్రాజ్యాన్ని నడపటమంటే మామూలు విషయం కాదు. మట్కాలో కొత్త కొత్త విధానాలు ప్రవేశపెట్టి కోట్లకు పడగలెత్తాడు. భారత్‌లో ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించిన సమయంలో రతన్ ఖత్రీని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. దాదాపు 20 నెలల పాటు జైల్లో ఉన్న ఖత్రీ తర్వాత విడుదలయ్యాడు. 2020లో రతన్ కన్నుమూశారు. క్రైమ్, థ్రిల్లర్ సినిమాను తలపించే ఇతని జీవితం గురించి నేటికీ ముంబై వీధుల్లో కథలు కథలుగా చెప్పుకుంటారు. మరి మట్కాలో చూపించింది రతన్ ఖత్రీ గురించా? లేక వైజాగ్ వాసు? గురించా అన్నది తెలియాలంటే నవంబర్ 14 వరకు వెయిట్ చేయాల్సిందే.

# సిటాడెల్ హానీ బన్నీ వెబ్ సిరీస్ రివ్యూ

హానీ (సమంత రుత్ ప్రభు) సినీ నటిగా చెలామణి అవుతూ ఓ ప్రాజెక్ట్ కోసం సీక్రెట్ ఏజెంట్‌గా పని చేస్తుంటుంది. ఆమెకు నాడియా అనే కూతురు కూడా ఉంటుంది. అలాగే రాహీ గంభీర్ (వరుణ్ ధావన్) స్టంట్ మాస్టర్‌గా పనిచేస్తూ బన్నీగా సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. విశ్వ అనే కోడ్ పేరుతో పని చేసే జగన్ (కేకే మీనన్) కోసం వీరద్దరూ పనిచేస్తుంటాడు. డేవిడ్ వద్ద ఉన్న ఓ డిస్క్‌ను దొంగిలించేందుకు రెడీ అవుతారు.


సీక్రెట్ ఏజెంట్ హానీ పేరుతో సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేసే సమయంలో ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నది? డేవిడ్ వద్ద ఉన్న సమాచారం, దాని వెనుక ఉన్న సీక్రెట్ ఏమిటి? రాహీ గంభీర్‌తో ప్రేమాయణం ఎలా సాగింది? కూతురు నాడియా సినిమా థియేటర్‌లో ఎందుకు ఉంది? సీక్రెట్ ఏజెంట్స్‌గా హానీ, బన్నీ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? విశ్వ కోడ్‌తో జగన్ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ వెబ్ సిరీస్ కథ.

డేవిడ్ కళ్లు గప్పి ఆయన వద్ద ఉన్న డిస్క్‌ను సొంతం చేసుకోవాలనే ప్లాన్‌తో హానీ ఏజెంట్‌గా పంపడం అనే పాయింట్‌తో కథలోకి తీసుకెళ్లిన తీరు బాగానే ఉంది. కానీ పాయింట్ చుట్టూ రాసుకొన్న యాక్షన్ ఎపిసోడ్ ఎఫెక్టివ్‌గా కనిపించదు. హానీ చేసిన ప్రయత్నంలో జరిగిన యాక్సిడెంట్‌తో కథ ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళుంది. అప్పటికే ఏజెంట్‌గా పనిచేసే బన్నీతో పరిచయం, ప్రేమ యూత్‌ను ఆకట్టుకొనేలా ఉన్నాయి. ఆ తర్వాత సినీ నటిగా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న హానీ ఎందుకు సీక్రెట్ ఏజెంట్‌గా మారిందనేది కన్విన్సింగ్‌గా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. సీక్రెట్ ఏజెంట్‌గాను, లవర్‌గా, తల్లిగా సమంత మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించారు. యాక్షన్ సీన్లలో కష్టపడిన విధానం, అలాగే వరుణ్ ధావన్‌తో కలిసి పండించిన రొమాన్స్ హైలెట్‌గా చెప్పుకోవచ్చు. వరుణ్, సమంత మధ్య లిప్ లాక్ యూత్‌కు పండుగ లాంటి విషయంగా మారింది. నాడియా పాత్ర కథలో భావోద్వేగాలను పండించేందుకు ఉపయోగపడింది. చిన్నారి అద్భుతంగా నటించింది. వరుణ్ ధావన్ ఇంతకు ముందెన్నడూ లేని విధంగా యాక్షన్, ఎమోషన్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో ఒదిగిపోయాడు. మిగితా క్యారెక్టర్లు కథలో భాగమై నడిచాయి.
ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్”ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్”

సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే.. అమన్ పంత్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. జోహన్ హెర్లీన్ సినిమాటోగ్రఫి ఈ మూవీకి స్పెషల్ ఎట్రాక్షన్. ఫైట్స్, ఛేజింగ్ సీన్లను క్యాప్చర్ చేసిన తీరు యాక్షన్ లవర్స్‌ను ఆకట్టుకొనేలా ఉంది. రూసో, రాజ్ డీకే అనుసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి. ప్రియాంక చోప్రా సిటాడెల్ కథను ఇండియన్ నేటివిటికి మార్చిన విధానం కొత్తగా ఉందని చెప్పుకోవచ్చు.





సమంత యాక్టింగ్, చైల్డ్ సెంటిమెంట్, యాక్షన్ తదితర అంశాల ఆధారంగా రూపొందిన వెబ్ సిరీస్ సిటాడెల్ హానీ బన్నీ. సీక్రెట్ ఏజెంట్ కథాంశం చుట్టు అల్లుకొన్న లవ్, ఎమోషన్స్ కొత్తగా లేకపోయినప్పటికీ.. ఫర్వాలేదనిపిస్తాయి. నాడియా క్యారెక్టర్ ఈ సినిమాకు బలంగా ఉంటుంది. ఈ వారం ఓటీటీలో యాక్షన్ లవర్స్‌కు చక్కటి ఎంటర్‌టైనర్‌గా నిలిచే సిరీస్‌గా ఉంటుంది.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com